62nd Year of Publication
అగ్రేసర స్థానిక దినపత్రిక
SAMACHARAM

RNI No.3139 / 1957
samacharamrajahmundry@gmail.com
www.samacharam.net
Follow Us
@samacharam1956

# సమాచారం

వ్యవస్థాపక సంపాదకులు : గంధం సీతారామాంజనేయులు
సంపాదకులు : గంధం నాగ సుబ్రహ్మణ్యం (1987-2004)

Phones : Rajahmundry : 2476991, 98489 97335, 85000 06991 (Editorial), 85007 55958, 2475958(Advt), Kakinada : 98484 84192

సంపుటి : 62 సంచిక : 319 | రాజమహేంద్రి 15-4-2018 ఆదివారం | పేజీలు : 4 రూ. : 2-00

# కుల రహిత సమాజమే అంబేద్కర్ ఆశయం : విసి




కాకినాడ, ఏప్రిల్ 14 :జెఎన్‌టియుకెలో శనివారం అలూమ్ని ఆడిటోరియంలో భారతరత్న బాబా సాహెబ్ డా.బిఆర్.అంబేద్కర్ 127వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాజ్యాంగకర్త, ఆర్థికవేత్త, తత్వవేత్త, న్యాయవాది అయిన డా.బిఆర్.అంబేద్కర్ చిత్ర పటానికి జెఎన్‌టియుకె అధికారులు పూలమాలలు వేసి అంజలి ఘటించారు. సభకు ముఖ్యఅతిథిగా ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ.ఎస్.రామకృష్ణారావు పాల్గొన్నారు. గౌరవ అతిథులుగా రెక్టార్ ప్రొ.కె.పూర్ణానందం, రిజిస్ట్రార్ ప్రొ.వి.వి.సుబ్బారావు, ఓఎస్‌డి ప్రొ.కె.వి.రమణ, ఎఫ్‌యుఆర్ డైరెక్టర్ ప్రొ.వి.శ్రీనివాసులు, యుసిఇకె ప్రిన్సిపాల్ ప్రొ.జివిఆర్.ప్రసాదరాజులు వేదికనలంకరించారు. జెఎన్‌టియుకె యుసిఇకె వైస్ ప్రిన్సిపాల్ అండ్ ఎస్సీ, ఎస్టీ లైజన్ ఆఫీసర్ డా.బి.బాలకృష్ణ సభకు అధ్యక్షత వహించి స్వాగతం పలికారు. తొలుత డా.బిఆర్.అంబేద్కర్ సెంట్రల్ లైబ్రరీలోని అంబేద్కర్ విగ్రహానికి ఉపకులపతి పూలమాలలు వేసి ఆయన సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ.ఎస్.రామకృష్ణారావు గారు మాట్లాడుతూ ప్రపంచంలోకల్లా ఉత్తమమైన రాజ్యాంగాన్ని భారతదేశ ప్రజలకు అందించి బ్రిటీషు వారి మన్ననలు పొందిన ఏకైక వ్యక్తి డా.బి.ఆర్.అంబేద్కర్ అని కొనియాడారు. మానవత్వాన్ని పెంపొందించడంపై, కుల రహిత సమాజ నిర్మాణంపై ఆయన చేసిన ఎనలేని కృషి కీర్తించదగినది. సాంఘిక సంఘ సంస్కర్తగా బడుగు వర్గాలకు విద్య యొక్క ఉన్నతిని తెలియజేస్తూ విద్యను ఒక ఆయుధంగా ఉపయోగించుకుని తమ ఎదుగుదలకు బాటలు వేసుకునేలా ప్రోత్సహించిన అంబేద్కర్ కృషి ప్రశంసించదగినది తెలిపారు. డా.బి.ఆర్.అంబేద్కర్ మట్టిలో పుట్టిన మాణిక్యమని, ఎన్నో అవరోధాలను ఎదిరించి తనదైన శైలిలో విజ్ఞానాన్ని సంపాదించి పలు రంగాలలో తన ప్రతిభను చాటి భారతదేశ కీర్తిని ఇనుమడింపజేశారు. ఈయన గొప్పతనాన్ని మెచ్చి పాశ్చాత్య దేశమైన అమెరికాలోని కాలిఫోర్నియాలో అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్ఠించారని తెలిపారు. ఆయన బహిష్కృత అనే రాజకీయ పార్టీని నెలకొల్పి అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడ్డారన్నారు. గాంధీ, నెహ్రూ సిద్ధాంతాలకు వ్యతిరేక దిశగా పయనిస్తూ ఒక పర్వతశ్రేణిలా తన కఠోరమైన ఆలోచనలతో ఢీకొన్నారన్నారు. సమానత్వం, సౌభ్రాతృత్వం, సమ న్యాయం, స్వేచ్ఛా స్వాతంత్ర్యాల కోసం ఆయన పాటుబడిన రీతి యువతకు ఆదర్శనీయమన్నారు. ఇటు వంటి సభలలో మహాత్ముల యొక్క గొప్పదనాన్ని తెలిపే వ్రాతప్రతులను విద్యార్థులకు అందించగలిగితే వారికి పాత తరం వారిపై అవగాహన కల్పించి స్ఫూర్తి కలిగించ వచ్చునన్నారు. రెక్టార్ ప్రొ.కె.పూర్ణానందం మాట్లాడుతూ అంబేద్కర్ కార్మికుల హక్కుల కోసం, మహిళా సాధికారిత కోసం ఎనలేని కృషి చేశారన్నారు. అంబేద్కర్ అందరి వాడని, ఆయన బోధించిన సూత్రాలను విద్యార్థులు అనుసరించాలన్నారు. ప్రాచీన కాలంలో అశోకుడి పరిపాలనలో కుల వ్యవస్థ లేదని, భారతదేశం చరిత్ర గొప్పదని, బౌద్ధ మతం మానవత్వానికి పెద్ద పీట వేసిందన్నారు. ఇప్పటి వ్యవస్థకు బౌద్ధ మతం సిద్ధాంతాలు ఎంతో అవసరమని, అప్పుడే నిలకడైన పరిపాలనను ప్రజలకు అందించగలమన్నారు. రిజిస్ట్రార్ ప్రొ.వి.వి. సుబ్బారావు మాట్లాడుతూ సమాజాన్ని మార్చ గలిగేది విద్య ఒక్కటేనని, విద్య వలన అన్ని రుగ్మతలను నిర్మూలించవచ్చునన్నారు. సమా జాన్ని మార్చగలిగే శక్తి కేవలం అధ్యాపకులకు, విద్యార్థులకు మాత్రమే ఉంటుందన్నారు. పాశ్చాత్య దేశాల మాదిరిగానే ఇక్కడ కూడా పేద విద్యా ర్థులకు విశ్వవిద్యాలయంలో పార్ట్‌టైం ఉపాధి కల్పించి వారికి చేయూతనిచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఓఎస్‌డి ప్రొ.కెవి.రమణ మాట్లా డుతూ పుట్టింది ఏ కులమైనా, ఏ ప్రాంతమైనా ఆర్థికంగా చిదిగినా ఉన్నత స్థానానికి ఎలా చేరు కోవచ్చునో అంబేద్కర్ జీవితమే ఒక ఉదాహరణ అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్‌లు, ప్రోగ్రాం డైరెక్టర్‌లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.